ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 గురువారం 21 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## లాభాల బాటలో దేశీయ సూచీలు

గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్త నెమ్మదించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్త నెమ్మదించడం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు.

# మూసీలో గోదావరిని పారిస్తాం



- 365 రోజులూ గోదావరి నీళ్లు పారేలా చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మూసీ సుందరీకరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీలను ఏర్పాటు చేయాల్సిందే
- తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం
- 2034 నాటికి ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని ధీమా
- రెవెన్యూ సంస్కరణల్లో రోల్ మోడల్‌గా భూభారతి
- పభుత్వంపై భారం పడకుండా సీఎస్ఆర్ నిధులతో ఆయా కంపెనీల సహకారంతో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు

**సూర్య గచ్చిబౌలి**

గోదావరి నదీ జలాలతో మూసీ నది ఏడాదంతా పారేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గోదావరి నుంచి 35 టీఎంసీల నీటిని గండిపేట, హిమాయత్‌సాగర్‌కు తరలించి 365 రోజులూ మూసీ నది స్వచ్ఛమైన నీటితో ప్రవహించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మూసీ సుందరీకరణ, ట్రిపుల్ ఆర్, ఫ్యూచర్ సిటీలను ఏర్పాటు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, మెట్రో రైల్ విస్తరణతో హైదరాబాద్‌లో రాత్రి సమయంలో కూడా మూసీ పరీవాహక ప్రాంతంలో వ్యాపారాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తా మని చెప్పారు. బుధవారం గచ్చిబౌలిలోని తాలింలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబుతో కలిసి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని తెలిపారు. 1994 నుంచి 2014 వరకు పనిచేసిన ముఖ్యమంత్రులు హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 - మిగతా 2లో



# ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధాస్త్రం

- 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025'కు లోక్‌సభ ఆమోదం
- ఆన్‌లైన్ మనీ గేమ్‌లు నిర్వహించినా, ప్రచారం చేసినా జైలుశిక్ష, భారీ జరిమానా
- నగదు బదిలీలకు వీలు కల్పించినా నేరమే
- ఇలాంటి గేమ్‌లతో యువత భవిష్యత్తు దెబ్బతింటోందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్
- ఆందోళన డబ్బు ప్రమేయం లేని ఈ-స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌కు ప్రోత్సాహం

5

# ఆ మరణాలకు బాధ్యులెవరు?

- కేంద్రమా? రాష్ట్ర ప్రభుత్వమా? జీహెచ్ఎంసీనా?
- కేబుల్ దుర్ఘటనపైతీవ్రంగా స్పందించిన హైకోర్టు
- విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల తొలగింపుపై సర్కార్‌కు నోటీసులు
- తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా



**సూర్య హైదరాబాద్**

'కేబుల్ వైర్ల కారణంగా ప్రజల ప్రాణాలు పోతున్నాయి. దీనికి బాధ్యులెవరో చెప్పండి? ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఐదుగురు అన్యాయంగా దుర్మరణం చెందారు. అందుకు బాధ్యులు కేంద్రమా? రాష్ట్రమా? జీహెచ్ఎంసీనా? కేబుల్ ఆపరేటర్లా? ఎవరికి వారు మాకు సంబంధం లేదని చెప్పడం దుర్మార్గం. కేబుళ్ల పునరుద్ధరణ సమస్యే కాదు'అని హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్ల తొలగింపుపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. హైదరాబాద్ లోని రామంతాపూర్‌లో శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుదాఘాతంతో ఐదుగురు మృతి చెందిన విషయం విదితమే. పాతబస్తీలో మరో నలుగురు మృతిచెందారు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయాన్ని - మిగతా 2లో



# బఫర్‌స్టాక్ వివరాలు ఎందుకు చెప్పట్లేదు?

**యూరియాపై కాంగ్రెస్ అసత్య ప్రచారం**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**సూర్య హైదరాబాద్**

రాష్ట్రంలో యూరి యా బఫర్ స్టాక్ గురించి ఎందుకు చెప్పడం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మీ వద్ద బఫర్ స్టాక్ ఉంచుకుని, కేంద్రం యూరియా ఇవ్వడం లేదని ఎందుకు ప్రచారం చేస్తున్నరు? రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు విధానాల కారణంగా యూరియా కృత్రిమ కొరత ఏర్పడింది. నేను చెప్పినదాంట్లో ఒక్క అక్షరం - మిగతా 2లో

# మహోగ్ర గోదావరి!

- భద్రాచలం వద్ద 48 అడుగులకు ప్రవాహం.. రెండో ప్రమాద హెచ్చరిక జారీ
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రులు పొంగులేటి, తుమ్మల ఆదేశాలు
- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోనూ ప్రమాద హెచ్చరికలు.. మునిగిన పంటలు
- సమ్మక్కసాగర్ బ్యారేజీకి 10.27 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- కృష్ణాలో శ్రీశైలానికి 4.78 లక్షలు, సాగర్‌కు 4.85 లక్షల క్యూసెక్కులు
- నేడు, రేపు తేలికపాటి వర్షాలు..



**సూర్య హైదరాబాద్**

గోదావరి మహోగ్ర రూపం దాల్చింది. పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలతో పెద్ద ఎత్తున వరద నదిలో చేరుతుండటంతో పలు జిల్లాల్లో ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం, ములు గు, భూపాలపల్లి జిల్లాల్లో అధికారులు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడగా.. పంటపొలాలు నీట మునిగాయి. దీంతో అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. భద్రాచలం వద్ద రాత్రి 10.05 గంటలకు గోదావరి 48 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. - మిగతా 2లో

# థర్డ్‌క్లాస్ సీఎం పెట్టిన అభ్యర్థిని సమర్థించే ప్రసక్తే లేదు!



- ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఏ కూటమీ సంప్రదించలేదు
- యూరియా ఇచ్చిన పార్టీ అభ్యర్థికే మద్దతిస్తాం
- 'మాకు మోదీ బాస్ కాదు.. రాహుల్ కూడా కాదు..
- కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ రాష్ట్ర ప్రజలను ఎంత అరిగోస పెడుతుందో అందరికీ తెలుసు



# ప్రజా ప్రభుత్వాల మనుగడ గవర్నర్ల దయపైనా?

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ప్రభుత్వం, గవర్నర్ మధ్య సామరస్యమేది?
- రెండోసారి ఆమోదించే బిల్లు రాష్ట్రపతి పరిశీలనకా?
- గవర్నర్‌కు ఆ అధికారాలు లేవు: సీజేఐ
- లేని అధికారం తలకెత్తుకుంటున్న సుప్రీం

5



# నింద మాటున ప్రభుత్వాలు కూల్చేస్తారా?

- న్యాయస్థానాల్లో విచారణ జరగకుండానే, నేర నిరూపణ కాకుండానే పడగొడతారా?
- ప్రధాని, ముఖ్యమంత్రి, మంత్రుల తొలగింపు బిల్లులపై విపక్షాల ముప్పేట దాడి
- బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా పైకి విసిరేసిన విపక్ష సభ్యులు
- నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులు కస్టడీలో ఉంటే పదవుల నుంచి తొలగించే మూడు బిల్లుల రూపకల్పన
- బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్రం.. వెంటనే తీవ్ర ఆందోళనకు దిగిన విపక్ష పార్టీలు
- విపక్షపాలిత ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే ఈ బిల్లులు తెచ్చారని మండిపాటు.. అధికార పార్టీ ఎంపీలతో వాగ్వాదం
- తీవ్ర గందరగోళం నడుమ బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫార్సు చేసిన మోదీ సర్కార్

2

# మూసీలో గోదావరిని పారిస్తాం

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. 2034 నాటికి ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని ధీమా వ్యక్తంచేశారు. 'నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హైటెక్‌సిటీకి పునాది వేసినప్పుడు కొందరు దానిని హేళన చేశారు. నేడు మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ కూడా కొందరికి ఇష్టం లేక విమర్శలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ %–%500 జాబితాలోని కంపెనీల్లో హైదరాబాద్‌లోనే 85 ఉన్నాయి. ఐటీ కంపెనీల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తోంది. హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'అని పేర్కొన్నారు.

**అంతర్జాతీయ స్థాయిలో..**

ఏటా రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలు కూర్చోవడానికి కుర్చీలు కూడా లేని పరిస్థితి ఉందని సీఎం అన్నారు. అందుకే అంతర్జాతీయ స్థాయిలో సకల సౌకర్యాలతో అత్యాధునిక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కోర్ అర్బన్ ప్రాంతంలో 39 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా, 11 ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఎనిమిది నెలల్లో రూ.30 కోట్ల సీఎస్ఆర్ నిధులతో అపర్ణ ఇన్‌ఫ్రా సంస్థ గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మిస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 2 నాటికి మిగిలిన 10 భవనాల నిర్మాణం పూర్తిచేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు.

**రోల్ మోడల్‌గా భూభారతి**

ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపేసి రెవెన్యూ




సంస్కరణల్లో రోల్ మోడల్‌గా భూభారతిని తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా సీఎస్ఆర్ నిధులతో ఆయా కంపెనీల సహకారంతో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి తాలింలో రూ.30 కోట్లతో మూడు ఎకరాల విస్తీర్ణంలో భవనం నిర్మిస్తామని తెలిపారు. భవనంలో డీఆర్ఓ, ఆరుగురు ఎస్ఆర్ఓల ఆఫీసులు, వెయిటింగ్ హాల్, టోకెన్ సిస్టమ్, వివాహ రిసెప్షన్ కోసం ప్రత్యేక హాల్, ఫీడింగ్ రూమ్, చిన్నారుల కోసం క్రష్ సెంటర్, వృద్ధుల కోసం ర్యాంప్, వీల్‌చైర్ సదుపాయం, 300 కార్లకు పార్కింగ్, గ్రీన్ బిల్డింగ్, సెల్లార్ సిస్టమ్, కేఫ్ ఉంటాయని చెప్పారు. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరిన్ని విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు.

# నింద మాటున ప్రభుత్వాలు కూల్చేస్తారా?

న్యూఢిల్లీ

నేరం రుజువుకాకపోయినా కేవలం నిందారోపణలు ఉన్నాయన్న సాకుతో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన విపక్షపాలిత ప్రభుత్వాలను పడగొడతారా? అంటూ పార్లమెంట్ సాక్షిగా మోదీ ప్రభుత్వంపై విపక్ష పార్టీలు ముప్పేటదాడి చేశాయి. విపక్షపాలిత రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్రతో ఈ మూడు బిల్లులను రూపొందించారని విపక్ష సభ్యులు లోక్‌సభలో ధ్వజమెత్తారు. బిల్లులను తక్షణం ఉపసంహరించుకోవాలని నినాదాలతో హోరెత్తించారు. అయితే బిల్లులను సమర్థిస్తూ అధికార పార్టీ సభ్యులు సైతం దీటుగా స్పందించడంతో లోక్‌సభలో ఒక్కసారిగా మాటల మంటలు రాజుకున్నాయి. అధికార, విపక్ష సభ్యుల వాగ్వాదం మధ్య వివాదాస్పద మూడు బిల్లులను ప్రభుత్వం సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫార్సుచేసింది. తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను లోక్‌సభలో కేంద్రం ప్రవేశపెట్టింది. వెనువెంటనే విపక్ష పార్టీలపాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూలదోసేందుకే మోదీ సర్కార్ ఇలా అత్యంత వివాదాస్పద మూడు బిల్లులను తీసుకొచ్చిందంటూ బుధవారం లోక్‌సభలో విపక్షపార్టీల ఎంపీలు తీవ్ర ఆందోళనకు దిగారు. ఒకదశలో బిల్లు ప్రతులను చింపేసి ఆ ముక్కలను హోంమంత్రి అమిత్‌షా వైపు విసిరేశారు. ఐదేళ్లు, అంతకంటే ఎక్కువ శిక్ష పడే తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టయి, కస్టడీలో ఏకధాటిగా 30 రోజులుగా ఉన్న సందర్భాల్లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు ఉద్దేశిస్తూ 'గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్(సవరణ)బిల్లు, 2025, రాజ్యాంగం(130వ సవరణ)బిల్లు, 2025, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ(సవరణ)బిల్లు, 2025'బిల్లులను అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశపెట్టగానే గొడవ మొదలైంది.

**అమిత్, వేణుగోపాల్ మధ్య మాటల యుద్ధం**

బిల్లు ప్రవేశపెట్టగానే అమిత్‌షానుద్దేశిస్తూ కాంగ్రెస్ సీనియర్ సభ్యుడు కేసీ వేణుగోపాల్ మాటలతో విరుచుకుపడ్డారు. "రాజ్యాంగ మౌలికసూత్రాలను ఈ బిల్లులు ఉల్లంఘిస్తున్నాయి. 2010లో సోహ్రాబుద్దీన్ షేక్ నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో ఆనాడు రాష్ట్ర హోం మంత్రిగా పదవి వెలగబెడుతూనే అమిత్‌షా అరెస్టయ్యారు. సీబీఐ అరెస్ట్‌తో మూడు నెలలు జైళ్లోనే గడిపారు.

మరి ఈ నైతికత ఆనాడు మీకు లేదా?"అని వేణుగోపాల్ సూటి ప్రశ్న వేశారు. దీనికి ఇతర సభ్యులు గొంతు కలిపారు. దీంతో అమిత్‌షా దీటుగా బదులిచ్చారు. "అదొక తప్పుడు కేసు. అయినాసరే అరెస్టయిన వెంటనే పదవికి త్యజించి నా నైతికతను నిరూపించుకున్నా. పదవికి రాజీనామా చేశా. కేసులో నిర్దోషిగా బయటపడేదాకా ఎలాంటి చట్టబద్ధ పదవిని చేపట్టలేదు"అని అన్నారు. మధ్యాహ్నం సభ రెండుగంటలకు మళ్లీ మొదలయ్యాక ఈ మూడు బిల్లులను సంయుక్త పార్లమెంట్ కమిటీకి సిఫార్సుచేస్తూ తీర్మానం చేసి మూజువాణి ఓటుతో ఆమోదించిన సందర్భంలో విపక్షసభ్యులు మళ్లీ లేచి నిలబడి నినాదాలుచేశారు. అప్పటికే ఈ మూడు బిల్లుల ప్రతులను కాంగ్రెస్ ఎంపీలు జ్యోతిమణి, ప్రణీత షిండే తోటి ఎంపీలకు పంచారు.

తమ చేతికొచ్చిన బిల్లుల ప్రతులను తృణమూల్ కాంగ్రెస్ నేత కళ్యాణ్ బెనర్జీసహా పలువురు విపక్షసభ్యులు చింపేసి అమిత్‌షా వైపు విసిరేశారు. కొన్ని షా సీటు వద్ద పడ్డాయి. షా ముందున్న



మైక్రోఫోన్‌ను లాగిపడేసేందుకు బెనర్జీ విఫలయత్నంచేశారు. దీంతో షాకు రక్షణగా కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజులు షా సీటు వద్దకు వచ్చి అడ్డుగా నిలబడ్డారు. వెల్‌లోకి దూసుకొచ్చిన టీఎంసీ మహిళానేత మహువా మొయిత్రాసహా విపక్షనేతల నినాదాలతో సభ మార్మోగింది. కొందరు బీజేపీ సభ్యులు సైతం వెల్‌లోకి దూసుకొచ్చి విపక్షసభ్యులతో వాగ్వాదానికి దిగారు. వీరిని బీజేపీ సభ్యుడునిశికాంత్ దూబే వారించి తమతమ సీట్ల వద్దకు పంపించారు. వివాదాస్పద బిల్లులను ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నేత మనీశ్ తివారీ, ఆర్ఎస్‌పీ నేత ఎన్‌కే ప్రేమచంద్రన్, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, ఎస్పీ నేత ధర్మేంద్ర యాదవ్ మాట్లాడారు.

తర్వాత సభ మూడు గంటలకు మొదలయ్యాక అమిత్ షాకు రక్షణగా పార్లమెంట్ సెక్యూరిటీ సర్వీస్ నుంచి 12 మంది మార్షల్స్ వచ్చి పక్కనే నిలబడ్డారు. అయినాసరే విపక్షసభ్యులు బిల్లుల వ్యతిరేక నినాదాలను కొనసాగించారు. యావత్ ఘటనపై స్పీకర్ తీవ్రవిచారం వ్యక్తంచేశారు. ఇలాంటి ఉదంతాలు సభ గౌరవాన్ని తగ్గిస్తున్నాయని ఓం బిర్లా ఆవేదన వ్యక్తంచేశారు. ఎల్లవేళలా తెలుపురంగు టీ%–%షర్ట్ ధరించే లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ మూడు బిల్లులను వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా నలుపురంగు టీ%–%షర్ట్ ధరించారు.

ఎవరేమన్నారంటే..

**పోలీస్ రాజ్యంగా మారుస్తున్నారు**

"ఇలా మూడు అక్రమ చట్టాలను తెచ్చి భారత్‌ను పోలీస్ రాజ్యంగా మార్చాలనుకుంటున్నారు. సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలు ఇష్టారీతిన అరెస్ట్‌చేసేందుకు మోదీ సర్కార్ మరింత స్వేచ్ఛనిస్తోంది. ఈ ఏజెన్సీలే జడ్జీలుగా, కార్యనిర్వాహక వ్యవస్థలుగా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ పోకడ ఎన్నికల ద్వారా కొలువుతీరిన ప్రభుత్వాలకు మరణశాసనం వంటిది. ఈ మూడు బిల్లులు హిట్లర్ పాలనలో నాజీ సైన్యం అధికారిక రహస్య పోలీస్ విభాగాన్ని గుర్తుకుతెస్తున్నాయి. విపక్షాలపాలిత రాష్ట్రప్రభుత్వాలను అస్థిరపరిచేందుకే బిల్లులను తెచ్చారు"

%–% ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ

**రాజ్యాంగ మౌలికస్వరూపాన్ని నాశనంచేస్తున్నారు.**

"రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సర్వనాశనం చేసేలా ఈ మూడు బిల్లులను తీసుకొచ్చారు. సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం ఇప్పటికే దుర్వినియోగపరుస్తోంది. ఇక ఈ మూడు బిల్లులు చట్టాలుగా మారితే ఈ రాజకీయ దుర్వినియోగ వరదకు గేట్లు ఎత్తినట్లే అవుతుంది. ఈ ధోరణిని ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానం సైతం తూర్పారబట్టింది. కొత్త బిల్లులు రాజ్యాంగపరిరక్షణ అస్త్రాలను నిర్వీర్యంచేస్తున్నాయి"

%–% కాంగ్రెస్ నేత మనీశ్ తివారీ

**'జైలు'పాలనపై నిర్ణయం ప్రజలదే**

"తమ పీఎం, సీఎం, మంత్రులు తీవ్ర నేరారోపణలతో అరెస్టయి జైలు ఉండి అక్కడి నుంచే పరిపాలించడం ఎంతవరకు సబబో ప్రజలే నిర్ణయించుకోవాలి. ప్రజాజీవితం గడిపే పాలకుల్లో తగ్గుతున్న నైతికతకు చెక్‌పెట్టేందుకే ఈ మూడు బిల్లులన తెచ్చాం. రాజకీయాలకు మళ్లీ సమగ్రత తేవడమే బిల్లుల లక్ష్యం. భవిష్యత్తులో పాలకులు తీవ్రనేరాలతో జైలుపాలైనా అక్కడి నుంచే పరిపాలిస్తారని రాజ్యాంగ నిర్ణేతలు ఆనాడు రాజ్యాంగ రచన సమయంలో ఊహించి ఉండరు"

%–% బీజేపీ అగ్రనేత అమిత్ షా

**మధ్యయుగాలకు మోసుకెళ్తాయి**

ఈ మూడు బిల్లులు మళ్లీ దేశాన్ని మధ్యయుగాల నాటి దురవస్థకు తీసుకెళ్తాయి. ఈ బిల్లులు చట్టాలుమారితే ఖచ్చితం మనం మధ్యయుగాలకు వెళ్తాం. అక్కడ రాజు తనకు నచ్చని వ్యక్తులను పదవుల నుంచి పక్కకు తప్పిస్తాడు. ఆ పదవిలోని వ్యక్తి ముఖం కూడా నచ్చలేదంటే ఈడీ రంగప్రవేశంచేసి అరెస్ట్‌చేస్తుంది. నేరారోపణ రుజువుకాకపోయినా కేవలం 30 రోజులుగా జైళ్లో ఉన్నాడన్న కారణం చూపి.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన వ్యక్తి ప్రభుత్వాన్ని కూలదోస్తారు"

%–% లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ

**అంత తొందరెందుకు?**

'అత్యున్నత పదవుల్లోని నేతలను తొలగించేందుకు ఉద్దేశించిన ఇంతటి కీలకమైన బిల్లులను ఎందుకు హడావిడిగా ప్రవేశపెడుతున్నారు? బిల్లుల గురించి ముందస్తు సమాచారం లేదు. హడావిడిగా బిల్లుల ప్రతులను సభలో నామామాత్రం కొద్దిమందికి పంపిణీ చేసి వెంటనే బిల్లులను లోక్‌సభ ముందుకు తెచ్చారు. సభా నిబంధనలను ఈ బిల్లుల విషయంలో అస్సలు పాటించలేదు"

%–% ఆర్ఎస్‌పీ పార్టీ సభ్యుడు, ఎంపీ ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్

**ప్రజాస్వామ్యశకానికి పాతరేసే కుట్ర**

"భారత్‌లో ప్రజాస్వామ్య శకానికి ముగింపు పలికే దురుద్దేశంతో ప్రభుత్వం ఈ మూడు బిల్లులు తెచ్చింది. బిల్లులను తేవడం చూస్తుంటే సూపర్ ఎమర్జెన్సీ పీడకలను ప్రభుత్వ పెద్దలు సాకారంచేసుకునేందుకు వేసిన తొలి అడుగులా తోస్తోంది. దేశ న్యాయవ్యవస్థ స్వతంత్రను కాలరాసేందుకు ఈ బిల్లులను తెచ్చారు. ప్రజాస్వామ్యం, సమాఖ్య స్ఫూర్తిని సర్వనాశనంచేసే కుట్ర ఇది. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతకైనా తెగించి ఈ బిల్లులు చట్టాలుగా మారకుండా అడ్డుకుందాం"

%–% టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీ

**ఇది ఇంగిజ్ఞానానికి సంబంధించింది**

"మీరు 30రోజులపాటు కస్టడీలో ఉండి కూడా మంత్రిగా పదవిలో కొనసాగుతానని వాదించడం ఎంత వరకు సమర్థనీయం? ఇది పూర్తిగా ఇంగితజ్ఞానానికి సంబంధించిన విషయం. ఈ మూడు బిల్లుల్లో నాకైతే ఎలాంటి తప్పు కనిపించట్లేదు. ఈ అంశం మినహా బిల్లుల్లో లోతైన అంశాలు ఉంటే మాత్రం ఖచ్చితంగా సంయుక్త పార్లమెంట్ కమిటీలో చర్చించాల్సిందే. దేశ ప్రయోజనకర అంశాలు ఉన్నాయో లేదో తేల్చాలి"

%–% తిరువనంతపురం కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్

## బఫర్‌స్టాక్ వివరాలు ఎందుకు చెప్పట్లేదు?

-మొదటిపేజీ తరువాయి

తప్పుంటే రాజీనామా చేస్తా.. లేకుంటే మీరు రాజీనామా చేయాలి' అని మంత్రి తుమ్మలకు రాంచందర్‌రావు సవాల్ చేశారు. ఖమ్మం జిల్లాలో గతేడాది 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగితే, ఈసారి సాగు విస్తీర్ణం పెరగకున్నా యూరి యా డిమాండ్ గతం కంటే ఎక్కువ ఎందుకు పెరిగిందో తుమ్మల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యూరి యా కేటాయింపులపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని నిప్పులు చెరిగారు. యూరియా కేటాయింపులపై రాష్ట్రానికి కేంద్రం ఎప్పుడూ తక్కువ చేయలేదని, దీనిపై చర్చకు రావాలని తాను గతంలో సవాల్ చేసినా కాంగ్రెస్ నాయకులు ముందుకు రాలేదన్నారు. 'కేంద్ర ప్రభుత్వం 2025 రబీ సీజన్‌కు తెలంగాణాకు 12.47 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసింది. ఇందులో రాష్ట్రప్రభుత్వం 10.43 లక్షల మెట్రిక్ టన్ను లు పంపిణీ చేయగా, 2.04 లక్షల మెట్రిక్ టన్నులు ఖరీఫకు ప్రారంభ నిల్వగా ఉంది. ఈ ఖరీఫ్‌కు కేంద్రం 5.18 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిం ది. అంటే, ఇప్పటివరకు (ఈనెల 14 వరకు) రాష్ట్ర ప్రభుత్వం వద్ద 7.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉం ది' అని అన్నారు. 'ఇదీ వాస్తవమయితే, మంత్రి తుమ్మల మాత్రం రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ 3 నెలల కిందటే ప్రకటన చేశారు. దీంతో రైతులు ఎరువుల దుకాణాలకు క్యూ కట్టారు. దళారులు బ్లాక్‌మార్కెట్‌కు తరలించారు' అని అన్నారు. 'రామగుండం, క్రిబ్‌కో, ఇఫ్కో నుంచి 15 వేల మెట్రిక్ టన్నులు, కరీకల్ పోర్టు నుంచి మరో 10 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా అవుతోంది. ఇదంతా కూడా మీ ఒత్తిడితో కాదు.. మా బాధ్యతగా ఇస్తున్నం'అని పేర్కొ న్నారు. కాగా, మార్వాడీ గోబ్యాక్ నినాదం వెనుక అర్బన్ నక్సల్స్ ఉన్నారని రాంచందర్‌రావు ఆరోపించారు. ఈ నినాదం వెనుక కొంతమంది కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారన్నారు. 'మా పార్టీ సీనియర్ బీసీ నేత బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిగా చేయాలని ఇటీవల ఢిల్లీ వెళ్లిన సందర్భంగా కోరిన సీఎం రేవంత్, ఇప్పుడు కాంగ్రెస్ బీసీ సీనియర్ నేత వీహెచ్‌ను ఎందుకు ప్రతిపాదించలేదు?' అని రాంచందర్‌రావు ప్రశ్నించారు. వెంకయ్య నాయుడు ఉప రాష్ట్రపతిగా పోటీ చేసినప్పుడు కాంగ్రెసకు తెలుగు ఫైడ్ ఏమైందని నిలదీశారు.

## థర్డ్‌క్లాస్ సీఎం పెట్టిన అభ్యర్థిని సమర్థించే ప్రసక్తే లేదు!

హైదరాబాద్

ఉపరాష్ట్రపతి అభ్యర్థులకు మద్దతు కోరుతూ ఏ కూటమి కూడా తమను సంప్రదించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. తమది స్వతంత్ర పార్టీ అని.. ఢిల్లీలో బాస్‌లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఎన్డీయే, ఇండి సహా ఏ కూటమితోనూ తమకు సంబంధం లేదని చెప్పారు. బుధవారమిక్కడ కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'మాకు మోదీ బాస్ కాదు.. రాహుల్ కూడా కాదు.. వారు చెప్పగానే మేం ఓట్లేస్తామా?' అని ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ తరపున అభ్యర్థి రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తయితే కచ్చితంగా వ్యతిరేకిస్తామని చెప్పారు. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ రాష్ట్ర ప్రజలను ఎంత అరిగోస పెడుతుందో అందరికీ తెలుసన్నారు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి, పార్టీ పెట్టిన అభ్యర్థిని సమర్థించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని రేవంత్ మాటలకే పరిమితమయ్యారని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బీసీనే ప్రకటించేవారని అన్నారు. ఉపరాష్ట్రపతిగా ఎవరికి మద్దతివ్వాలనేది ఇంకా నిర్ణయించలేదని, సెప్టెంబరు 9లోపు సమావేశమై తమ వైఖరి ప్రకటిస్తామని చెప్పారు. రాష్ట్ర రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏవైనా సరే.. వచ్చే నెల 9లోపు 2లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి తేవాలని డిమాండ్ చేశారు. ఓటింగ్‌లోపు రాష్ట్రానికి యూరియా తెచ్చిన పార్టీ అభ్యర్థికే ఓటు వేస్తామని ఆయన ప్రకటించారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతు కోసం కేసీఆర్‌ను కలుస్తానంటున్న రేవంత్‌రెడ్డి.. ముందు కలవాల్సింది కష్టాల్లో ఉన్న రైతులనని సూచించారు.

## ఆ మరణాలకు బాధ్యులెవరు...?

-మొదటిపేజీ తరువాయి

సవాల్ చేస్తూ భారతి ఎయిర్ టెల్ బుధవారం లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు.

**మధ్యంతర ఉత్తర్వులివ్వలేం**

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.రవి వాదనలు వినిపిస్తూ.. కేబుల్ వైర్ల ఏర్పాటు కోసం ముందుగా అన్ని అనుమ తులు తీసుకుని.. రూ.21 కోట్లు చెల్లించా మని తెలిపారు. ప్రభుత్వం తొలగించాలని నిర్ణయం తీసుకుంటే ముందుగా నోటీసులు ఇవ్వాలని, కానీ నోటీసులివ్వకుండా కేబుళ్లను కట్ చేయడం సరికాదని వాదించారు. గృహాలకు కేబుల్ తీసుకున్న వారు కూడా విద్యుత్ స్తంభాలను వినియోగించుకుంటున్నారని, అందుకు తమను బాధ్యులను చేయడం తగదని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయంతో ఇంటర్నెట్ సేవలు అందక డాక్టర్లు, న్యాయవాదులు, ఐటీ ఉద్యోగులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. టీజీఎస్పీడీసీఎల్, ప్రభుత్వం తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. సమస్య వచ్చినప్పుడల్లా ఇలా పిటిషన్లు వేస్తున్నారని అన్నారు. గతంలో ఇలాగే పిటిషన్ వేసి ఉపసంహరించుకున్నారని గుర్తుచేశారు. విద్యుత్ స్తంభాలపై పరిమితికి మించి కేబుళ్లు ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ దశలో తాము ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. వైర్ల తొలగింపుపై లిఖితపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశిస్తూ.. విచారణ వాయిదా వేశారు. అప్పటివరకు వైర్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని టీజీఎస్పీడీసీఎల్‌కు సూచించారు.

**వివరాలను మా ముందు ఉంచండి: లోకాయుక్త**

సాక్షిలో వచ్చిన 'కృష్ణుడి శోభాయాత్ర విషాదాంతం'వార్తకు లోకాయుక్త స్పందించింది. ఐదుగురు మృతి చెందిన ఘటనపై సుమోటోగా విచారణకు స్వీకరిస్తూ.. పూర్తి వివరాలను తమ ముందు ఉంచాలని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ (ఆపరేషన్స్), ఉప్పల్ సీఐని ఆదేశించింది. వచ్చే నెల 11లోగా వివరాలను సమర్పించాలని ఆదేశించింది.

## మహోగ్ర గోదావరి!

-మొదటిపేజీ తరువాయి

దేవస్థానం స్నానఘట్టాలు మునిగిపోగా.. కల్యాణ కట్ట కిందిభాగంలోకి వరద నీరు చేరింది. దీంతో భక్తులు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోనే.. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, భద్రాచలం పరిసరాల్లోని లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు జిల్లా అధికారులను వేర్వేరుగా ఆదేశించారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు భద్రాచలం గోదావరి వరద కరకట్టపై నుంచి వరద ఉధృతిని పరిశీలించారు. అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు తెలిపారు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద.. వాజేడు మండలం పేరూరు వద్ద అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యాక్ వాటర్‌తో చాలాచోట్ల పంట పొలాలు నీట మునగ్గా.. పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా 78 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు కలెక్టర్ దివాకర తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో కాళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తుపాకులగూడెం వద్ద సమ్మక్కసాగర్ బ్యారేజీకి అత్యధికంగా 10.27 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవ్వగా.. దిగువన మేడిగడ్డ బ్యారేజీకి 10.20 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. ఆయా బ్యారేజీలకు వచ్చిన వరద వచ్చినట్లే దిగువకు వదులుతున్నారు.

# ఉద్యోగుల హక్కులను కాపాడుకుంటాం

- ఉద్యోగుల సమస్యలపై స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తాం
- చట్టబద్ధమైన ఏ హక్కునూ వదులుకోం
- పీఆర్సీ నియామకం, పెండింగ్ డీఏలు, ఆరోగ్య సేవలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి
- ఏపీ ఎన్‌జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్



**విజయవాడ**

ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావంతో ఉన్నామని.. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో రాజీలేని పోరాటం కొనసాగిస్తామని, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి ఉపాధ్యక్షునిగా ఎన్నిక కావడం తనపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నానని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఇటీవల ఫరీదాబాద్ లో జరిగిన అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశంలో ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎ.విద్యాసాగర్ లను బుధవారం గాంధీనగర్‌లో ఏపీ ఎన్జీవో హోమ్‌లో జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఏపీ ఎన్జీజీవో నాయకత్వానికి దక్కిన ఈ గౌరవం రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి దక్కిన గౌరవంగా భావిస్తున్నానన్నారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం తనపై మరింత బాధ్యతలను పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి సీపీఎస్ రద్దు వంటి అంశాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ప్రధాన డిమాండ్లు అయిన డీఏల మంజూరు, పీఆర్సీ కమిటీ నియామకం, ఆరోగ్య సేవల అమలు వంటి సమస్యలను పరిష్కరించడంలో రాజీలేని పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన దరిమిలా స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో ప్రధానంగా పెండింగ్ లో ఉన్న మూడు డి ఏలు, పి ఆర్ సి కమిటీ ఏర్పాటు, ఉద్యోగులకు అందించాల్సిన ఆరోగ్య సేవలలో ఎదురవుతున్న అవాంతరాలను అధిగమించేలా ప్రభుత్వం వైపు నుంచి చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వం 62 సంవత్సరాలకు పెంచిన పదవీ విరమణ వయస్సు కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల పాఠశాలల ఉద్యోగులకు సైతం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరనున్నామన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా ప్రభుత్వం చర్యలు ఉండాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వానికి ఉన్న అడ్డంకులను దృష్టిలో పెట్టుకొని కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం చేసేందుకు సమావేశంలో కార్యాచరణ ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. హెడ్ క్వార్టర్స్ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు సైతం ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు 2019లో కేటాయించిన ఇళ్ల స్థలాలను ఉద్యోగులకు లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరనున్నామన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలే లక్ష్యంగా పనిచేస్తున్న తమ సంఘానికి వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించే బాధ్యత తమ భుజస్కందాలపై ఉందన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు హక్కుగా రావలసిన ప్రతి అంశాన్ని ఈ సమావేశంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. జాతీయస్థాయిలో ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ అంశాన్ని కూడా స్టడీ చేసి ఉద్యోగులకు ఇబ్బంది కలిగే అంశాలను నిర్ద్వందంగా తిరస్కరిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కార్మికులు, పెన్షనర్లకు హక్కుగా రావలసిన ప్రతి అంశాన్ని ఈ సమావేశంలో చర్చించి సహేతుకమైన, సామరస్యపూర్వక పరిష్కారం సాధిస్తామన్నారు. ఉద్యోగులలో నెలకొన్న అసంతృప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

కార్యక్రమంలో విద్యా సాగర్‌తో పాటు జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణలను ఘనంగా సత్కరించారు. జిల్లా అసోసియేటెడ్ ప్రెసిడెంట్ వీవీ ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీవీ రమణ, నగర అధ్యక్షులు సీవీఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎస్కే నజీరుద్దీన్, ఉపాధ్యక్షులు సీహెచ్ మధుసూధనరావు, ఖాసిం సాహెబ్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు సాంబశివరావు, మహిళా ప్రతినిధి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గేమింగ్‌పై నిషేధాస్త్రం

**న్యూఢిల్లీ:**

దేశంలో జనం జేబులను గుల్లచేస్తూ, వారి ప్రాణాలను బలి తీసుకున్న ఆన్‌లైన్ గేమ్‌లకు చెక్‌పెట్టే దిశగా అత్యంత కీలకమైన బిల్లును లోక్‌సభ ఆమోదించింది. డబ్బుతో ముడిపడి ఉన్న ఆన్‌లైన్ గేమ్‌లను నిర్వహించినా లేక ప్రోత్సహించినా లేక ప్రచారం చేసినా జైలుశిక్ష లేదా భారీ జరిమానా.. కొన్నిసార్లు జైలుశిక్షతోపాటు జరిమానా కూడా విధించేలా 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు%-%2025'ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఆన్‌లైన్ మనీ గేమింగ్‌పై ఉక్కుపాదం మోపుతూ కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్‌ఐఆర్)కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించడంతో, చర్చ లేకుండానే ఈ బిల్లు మూజువాణి ఓటుతో సభలో ఆమోదం పొందింది. బిల్లును ఇక రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అక్కడ కూడా ఆమోదం పొందితే రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారుతుంది.

**ఎన్నో కుటుంబాలు నాశనం: స్పీకర్**

ఆన్‌లైన్ మనీ గేమింగ్ యువతకు వ్యసనంగా మారిందని, వారు ఆర్థికంగా నష్టపోతున్నారని, అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుపై ఆయన లోక్‌సభలో కొద్దిసేపు మాట్లాడారు. డబ్బుతో ప్రమేయం లేని ఈ%-%స్పోర్ట్స్, ఆన్‌లైన్ సోషల్ గేమింగ్‌ను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందని, ఇందుకోసం ఒక అథారిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఆన్‌లైన్ మనీ గేమింగ్ యాప్‌ల వల్ల యువత నష్టపోవడంతోపాటు మనీ లాండరింగ్, ఆర్థిక నేరాలు, మోసాలు సైతం జరుగుతున్నాయని గుర్తుచేశారు.


యాప్‌ల ద్వారా ఉగ్రవాద సంస్థలకు నిధులు అందుతాయని తెలిపారు. దీనిపై చర్చలో పాల్గొనాలని ప్రతిపక్ష సభ్యులను కోరగా, వారు వినిపించుకోలేదు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ... ప్రమాదకరమైన ఆన్‌లైన్ ఆటల వల్ల ఎన్నో కుటుంబాలు నాశనమయ్యాయని, యువత భవిష్యత్తు దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆన్‌లైన్ గేమ్‌లపై ప్రభుత్వం నిషేధం విధించాలని గతంలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయని అన్నారు. ఎస్‌ఐఆర్ చర్చించాలని పట్టుబడుతూ విపక్షాలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తుండడంతో స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.

ఇండియాలో ఆన్‌లైన్ మనీ గేమ్‌ల వల్ల ప్రతిఏటా 45 కోట్ల మంది దాదాపు రూ.20,000 కోట్లు నష్టపోతున్నట్లు ప్రభుత్వం అంచనా వేసింది.

**ఏమిటీ బిల్లు?**

అన్ని రకాల ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్(సట్టా, పోకర్, రమ్మీ, కార్డ్ గేమ్స్)తోపాటు ఆన్‌లైన్ ఫ్యాంటసీ స్పోర్ట్స్, ఆన్‌లైన్ లాటరీలను నిషేధిస్తూ ఈ బిల్లును తీసుకొచ్చారు. డబ్బులు పెట్టి ఆన్‌లైన్‌లో ఆడే క్రీడలపై నిషేధం అమలవుతుంది.

ఆన్‌లైన్ గేమ్‌లకు ప్రచారం చేసినవారు కూడా నేరస్తులే. ఇలాంటి గేమ్‌ల్లో ఒకరి నుంచి మరొకరికి



ఆన్‌లైన్‌లో నగదు బదిలీలకు వీలు కల్పించిన బ్యాంక్‌లు లేదా ఆర్థిక సంస్థలను సైతం శిక్షిస్తారు.

ఆన్‌లైన్ గేమ్‌ను ఏ రూపంలో నిర్వహించినా, ప్రోత్సహించినా, ప్రచారం చేసినా నేరమే. అంటే కంప్యూటర్ లేదా మొబైల్ ఫోన్ ద్వారా చేసినా నేరంగా పరిగణిస్తారు. సోషల్ మీడియా లేదా పత్రికలు లేదా టీవీల్లో ప్రచారం చేసినా శిక్ష తప్పదు.

నైపుణ్యం లేదా అదృష్టం(చాయిప్)పై ఆధారపడిన ఏ గేమ్ అయినా నిషిద్ధమే.

మన దేశంలోనే కాకుండా.. దేశ సరిహద్దుల్లో లేదా విదేశీ గడ్డపై నుంచి గేమ్‌లను నిర్వహించినా దోషులే అవుతారు.

ఈ బిల్లు ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్‌ల్లో పాల్గొన్నవారిని దోషులుగా కాకుండా బాధితులుగానే పరిగణిస్తారు.

డబ్బుతో సంబంధం లేదని ఈ%-%స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమ్స్‌కు కొన్ని నియంత్రణలను బిల్లు సూచిస్తోంది.

సమాజంలో అశాంతి తలెత్తకుండా చూడాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని బిల్లులో పొందుపర్చారు.

డిజిటల్ టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

డబ్బు ప్రమేయం లేని ఈ%-%స్పోర్ట్స్ చట్టబద్ధమే అవుతాయి. ఇందుకోసం కేంద్ర క్రీడల శాఖ కొన్ని మార్గదర్శకాలు, ప్రమాణాలు రూపొందించాలని బిల్లులో సూచించారు. విద్యా, సాంస్కృతిక విలువలను పెంపొందించడానికి, నైపుణ్యాభివృద్ధికి, సమాజంలో ప్రజల మధ్య అనుసంధానానికి ఆన్‌లైన్ సోషల్ గేమ్స్‌ను ప్రోత్సహించవచ్చు. ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకోవాలి.

ఈ%-%స్పోర్ట్స్‌కు సంబంధించి శిక్షణ, పరిశోధనలకు ప్రభుత్వం మద్దతు ఇస్తుంది.

? మానసికోల్లాసం, నైపుణ్యాభివృద్ధి కోసం సోషల్, ఎడ్యుకేషన్ గేమ్స్ ఆడుకోవచ్చు.

ఆన్‌లైన్ గేమ్‌లను వర్గీకరించడానికి, రిజిస్టర్ చేసుకోవడానికి రూ.50 కోట్లతో జాతీయ స్థాయిలో గేమింగ్ అథారిటీ ఏర్పాటు చేస్తారు. దీనికి ప్రతిఏటా రూ.20 కోట్లు కేటాయిస్తారు. ఎలాంటి గేమ్ అనేది ఈ అథారిటీ నిర్ణయిస్తుంది. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తుంది.

**గేమింగ్ సంస్థల అభ్యంతరాలు**

ఆన్‌లైన్ మనీ గేమింగ్‌ను నిషేధించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని గేమింగ్ సంస్థలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. ఇండియా గేమింగ్ ఫెడరేషన్, ఈ%-%గేమింగ్ ఫెడరేషన్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫాంటసీ స్పోర్ట్స్ వంటి సంస్థలు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాశాయి. మన దేశంలో ఆన్‌లైన్ స్కిల్ గేమింగ్ పరిశ్రమ నానాటికీ వృద్ధి చెందుతోందని, దీని విలువ రూ.2 లక్షల కోట్లకు చేరిందని వెల్లడించాయి.

ఈ గేమ్‌లతో ప్రతిఏటా రూ.31,000 కోట్లకుపైగా ఆదాయం వస్తోందని తెలిపాయి. ప్రభుత్వానికి ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా ఏటా రూ.20,000 కోట్లకుపైగా ఆదాయం లభిస్తోందని గుర్తుచేశాయి. ఈ పరిశ్రమ ప్రతి సంవత్సరం 20 శాతం వృద్ధి రేటు నమోదు చేస్తోందని, 2028 నాటికి రెండురెట్లు అవుతుందని పేర్కొన్నాయి. అందుకే ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశాయి.

**శిక్షలేమిటి?**

ఆన్‌లైన్ గేమ్‌లు నిర్వహిస్తే మూడేళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది లేదా రూ.కోటి దాకా జరిమానా చెల్లించాల్సి రావొచ్చు. కొన్ని సార్లు ఈ రెండు శిక్షలూ అనుభవించాలి. ఆన్‌లైన్ మనీ గేమ్‌లకు ప్రచారం చేస్తే రెండేళ్ల దాకా జైలు శిక్ష లేదా రూ.50 లక్షల జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో ఈ రెండు శిక్షలూ విధించవచ్చు. నగదు బదిలీలకు సహకరిస్తే మూడేళ్ల దాకా జైలుశిక్ష లేదా రూ.కోటి జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో రెండు శిక్ష లూ విధించడానికి ఆస్కారం ఉంటుంది. ఆన్‌లైన్ గేమ్‌లు నిర్వహిస్తూ మళ్లీమళ్లీ దొరికిపోతే 3 నుంచి 5 సంవత్సరాల దాకా జైలుశిక్ష, రూ.2 కోట్ల దాకా జరిమానా తప్పదు. నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు న మోదు చేస్తారు. వారెంట్ లేకుండానే నిందితులను అరెస్టు చేయొచ్చు, విచారించవచ్చు. ఆన్‌లైన్ గేమ్‌లకు ప్రచారం కల్పిస్తే సినిమా నటులైనా, క్రికెట్ ఆటగాళ్లయినా, ఇతర ప్రముఖులైనా శిక్ష నుంచి ఎలాంటి మినహాయింపులు ఉండవు. ఆన్‌లైన్ గేమ్‌లను నిషేధించడం వల్ల ప్రభు త్వం కొంత ఆదాయం కోల్పోయే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాన్ని, సమాజం బాగును దృష్టిలో పెట్టుకొని నిషేధం వైపే మొగ్గు చూపినట్లు సీనియర్ అధికారి చెప్పారు.

## ప్రజా ప్రభుత్వాల మనుగడ గవర్నర్ల దయపైనా?



**న్యూఢిల్లీ**

"దేశ పాలన వ్యవస్థలో అతి కీలకమైన గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సామరస్యం ఉందా? అతి పెద్ద అధికార కేంద్రాలైన ఈ రెండు వ్యవస్థల నడుమ పలు కీలక అంశాలపై రాజ్యాంగంలో పేర్కొన్న మేరకు ప్రజా ప్రయోజనాలే పరమావధిగా సజావుగా సంప్రదింపుల ప్రక్రియ అసలు జరుగుతోందా?"అని సర్వోన్నత న్యాయస్థానం కీలక సందేహాలు లేవనెత్తింది. రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో దేశం ఏ మేరకు సఫలమైందో అర్థం కాని పరిస్థితి నెలకొందంటూ ఆవేదన వెలిబుచ్చింది. "అసెంబ్లీలు ఆమోదించే బిల్లులను గవర్నర్ నిరవధికంగా పెండింగ్‌లో ఉంచితే పరిస్థితేమిటి? మెజారిటీ ప్రజల తీర్పు ఆధారంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ మనుగడ గవర్నర్ల చపలత్వంపై ఆధారపడ్డట్టేగా! ఇది ఏ మేరకు సబబు? రాష్ట్రంలో పాలన తదితరాలపై దీని ప్రభావం తీవ్రంగా ఉండదా?"అంటూ ప్రశ్నాస్త్రాలు సంధించింది. అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపే బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం గవర్నర్లకు లేదని పునరుద్ఘాటించింది. "ఆర్టికల్ 200 ప్రకారం ఈ విషయంలో గవర్నర్ ముందు నాలుగు మార్గాలున్నాయి. బిల్లుకు ఆమోదం, పెండింగ్, రాష్ట్రపతి పరిశీలనకు పంపడం, అసెంబ్లీ పరిశీలనకే తిప్పి పంపడం. అసెంబ్లీ గనక బిల్లును మళ్లీ ఆమోదించి పంపితే దాన్ని రెండోసారి రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం గవర్నర్‌కు లేదు"అని స్పష్టం చేసింది. రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేసే విషయంలో గవర్నర్లతో పాటు ఏకంగా రాష్ట్రపతికి కూడా గడువు నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఇటీవల సంచలనాత్మక తీర్పు వెలువరించడం తెలిసిందే. ఈ విషయంలో సుప్రీంకోర్టు తన పరిధి దాటి వ్యవహరించిందని పలువురు న్యాయ నిపుణులు కూడా అభిప్రాయపడ్డారు. అనంతరం ఈ విషయమై సర్వోన్నత న్యాయస్థానానికి ఉన్న అధికార పరిధిపై పలు రాజ్యాంగపరమైన సందేహాలు లేవనెత్తుతూ ప్రధాన న్యాయమూర్తికి రాష్ట్రపతి ఏకంగా ప్రశ్నావళి పంపడం మరింత కలకలం రేపింది. సీజేఐకి రాష్ట్రపతి ప్రశ్నావళి పంపడం తాలూకు రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం బుధవారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. గవర్నర్ల నియామకం, అధికారాలకు సంబంధించి రాజ్యాంగ పరిషత్‌లో జరిగిన చర్చలను ఉటంకిస్తూ కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు విన్పించారు. కొందరు ఆరోపిస్తున్నట్టుగా గవర్నర్ పదవి రాజకీయ ఆశ్రయానికి ఉద్దేశించినది కానే కాదని మెహతా స్పష్టం చేశారు. రాజ్యాంగం నిర్దేశించిన మేరకు గవర్నర్‌కు పలు కీలక అధికారాలు, బాధ్యతలు దఖలు పడ్డాయని గుర్తు చేశారు. "రాష్ట్రపతికి, గవర్నర్లకు ఇలా గడువు నిర్దేశించడమంటే అత్యున్నత వ్యవస్థల్లో ఒక వ్యవస్థ రాజ్యాంగం తనకు దఖలు పరచని అధికారాలను నెత్తిన వేసుకోవడమే తప్ప మరోటి కాదు. అంతిమంగా ఇది రాజ్యాంగపరమైన అవ్యవస్థకే దారి తీస్తుంది"అని హెచ్చరించారు. గవర్నర్లు తమ విచక్షణాధికారాన్ని అత్యంత పరిమితంగా మాత్రమే ఉపయోగిస్తారని చెప్పుకొచ్చారు. దీనిపై ధర్మాసనం సూటిగా స్పందించింది. "చట్టం అమలు తాలూకు తీరుతెన్నులపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తామే తప్ప తమిళనాడు ప్రభుత్వం, గవర్నర్ కేసులో రాష్ట్రపతికి, గవర్నర్లకు గడువు విధిస్తూ సుప్రీం ధర్మాసనం వెలువరించిన నిర్ణయంపై కాదు. ఈ విషయంలో సలహాపూర్వక న్యాయపరిధికే పరిమితం అవుతాం తప్ప అపీల్ కోర్టులా వ్యవహరించబోం"అని స్పష్టం చేసింది. సీజేఐ ధర్మాసనంలో న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చందూర్కర్ ఉన్నారు.

## మొసళ్లతో పోరాడి గెలిచిన మహిళలు

**భర్త, చిన్నారిని కాపాడుకున్న వైనం**
**ధైర్యసాహసాలు ప్రదర్శించిన ఇద్దరు మహిళలు**



**బహ్రెయిచ్**

తమ వారికి ఏదైనా ఆపదొస్తే మహిళ అపరకాళిగా మారుతుందన్న విషయాన్ని ఉత్తరప్రదేశ్ మహిళలు రుజువుచేశారు. ప్రవాహంలో హఠాత్తుగా ప్రత్యక్షమై ప్రాణసంకటంగా మారిన మొసళ్ల నుంచి తమ వారికి ఇద్దరు మహిళలు రక్షించుకున్న ఘటనలు ఆదివారం బహ్రెయిచ్ జిల్లాలో జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ృభర్త కాలిని నోట కరిచిన మొసలి నుంచి భార్య కాపాడగా, మరో ఘటనలో ఐదేళ్ల కుమారుడిని మొసలి బారి నుంచి చాకచక్యంగా కాపాడి మరో మహిళ తన తల్లిప్రేమను నిరూపించుకుంది. ఖైరీఘాట్ పరిధిలోని ఘాఘ్రా నదీప్రవాహానికి అనుసంధానంగా ధకియా గ్రామంలో ఒక కాలువ ప్రవహిస్తోంది. ఇందులోకి ఏడు అడుగుల మొసలి వచ్చిచేరింది. ఆదివారం కాలువ సమీపంలో ఆడుకుంటున్న ఐదేళ్ల బాలుడు వీరును అది ఒక్కసారిగా నోటకరిచి కాలువలోకి లాక్కెళ్లింది. అక్కడే ఉన్న బాలుడి తల్లి మాయా ఒక్క సెకన్ కూడా ఆలోచించకుండా వెంటనే మొసలిని సమీపించి తన వద్ద ఉన్న ఇనుప రాడ్డుతో దానిపై దాడిచేసింది. ఆపకుండా పలుమార్లు రాడ్‌తో కొట్టడంతో దెబ్బలకు తాళలేక అది బాలుడిని విడిచిపెట్టింది. విషయం తెల్సుకున్న బహ్రెయిచ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అక్కడికి చేరుకుని కాలువలోకి మళ్లీ మొసళ్లురాకుండా వలలు ఏర్పాటుచేయించారు. మోతీపూర్ పరిధిలోని మాధవపూర్ గ్రామంలో అటుగా వెళ్లేందుకు రామ్‌తాలియా కాలువ దాటాల్సి ఉంటుంది. ఆదివారం 45 ఏళ్ల సైఫూ తన భార్య సుర్జానా, బంధువుతో కలిసి కాలువ దాటుతుండగా అందులోని పెద్ద మొసలు సైఫూ కాలిని నోట కరిచి కాలువ లోపలికి లాక్కెళ్లింది. ప్రాణభయంతో సైఫూ అరడం మొదలెట్టాడు. పక్కనే ఉన్న భార్య సుర్జానా ఏమాత్రం భయపడకుండా చీర కొంగును అతని వైపు విసిరి పట్టుకుని బయటకు లాగింది. ఇది చూసిన సమీప గ్రామస్థులు పరుగున వచ్చి కర్రలతో మొసలిపై దాడి చేసి సైఫూ కాలిని ఎలాగోలా విడిపించారు.

# సంపాదకీయం

## నామమాత్రమైన సంక్షేమ చట్టాలు

కన్నవారు, తాము పెంచి పెద్ద చేసిన తమ వారు, బంధు బాంధవులు, కడదాక తమకు వెన్నంటి ఉంటారని అనుకుని, అశక్తత ఆవహించిన ముదిమి వయసులో, అందరూ వదిలి వేస్తుండగా, ఒంటరితనం భరించడం భయంకరమైన వేళ... విధి వంచితులైన ఎందరో వయోవృద్ధులు, పడుతున్న బాధలు వర్ణనాతీతం. వయో వృద్ధుల సంక్షేమార్థం చేసిన చట్టాలు, వాటి అమలుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కాగితాలకే పరిమితమై, ఆచరణకు నోచుకోలేక మృగ్యాలే అవుతున్నాయి. భారత దేశంలో ప్రస్తుతము 15కోట్లమంది వృద్ధులున్నారు. 2050 నాటికి వీరి సంఖ్య 32.3కోట్లకు చేరుతుందని అంచనా. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని వృద్ధుల సంఖ్య అప్పటికి రెండున్నర కోట్లు దాటే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 40 లక్షల మంది వయోవృద్ధులు ఉండగా, వీరిలో 10 శాతంకు మించకుండా ఆర్థికంగా, ఆరోగ్యంగా, తమ తమ పిల్లల, బంధువుల వద్ద ఉంటుండగా, మరికొందరు తమ పిల్లలే చేర్పించిన అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలలో తమ దుస్థితిని తామే తిట్టు కుంటూ, కాలం వెళ్లదీస్తున్నారు. ఆకలితో అలమటిస్తూ, అనారోగ్యాలకు బలి అవుతూ, నిరాదరణ నీడలో మగ్గుతూ, ఎందరో తమ దుస్థితికి ఆవేదన చెందుతుండటం హృదయ విదారకమై, గుండెలను పిండి వేస్తున్న సచిత్రం సర్వత్రా సాక్షాత్కార మిస్తున్నది. దేశంలో నెలకొన్న పరిస్థితుల వల్ల సామాన్యులకు నానాటికీ బతుకు భారము అవుతున్న రోజులివి. అదేక్రమములో వృద్ధుల పట్ల నిరాదరణ కూడా అంతకంతకు ఎక్కువై పోతోంది. దేశాన్ని పాలిస్తోంది ప్రధానంగా వృద్ధనేతలే అయినప్పటికీ వయోవృద్ధుల సమస్యలకు పరిష్కారం కనబడక పోవడము అసలైన విషాదం. దేశంలోని ప్రతి అయిదుగురి వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేదింపులకు గురవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యులే వృద్ధుల పాలిట శత్రువులుగా మారుతున్నారు. దూషణలకు పాల్పడటమే కాకుండా కొందరు శారీరక హింసకూ పాల్పడు తుండటం పతనమవుతున్న మానవతా విలువలకు నిదర్శనం. వాస్తవానికి వృద్ధులు జాతి సంపద! వారి అనుభవాలు ముందు తరాలకు అమూల్యమైన పాఠాలు. అందుకే పాశ్చాత్య దేశాలు వృద్ధుల సంరక్షణకు దీటైన చట్టాలు రూపొందించాయి. బతికినంత కాలం వృద్ధులను కుటుంబ సభ్యులు ఆదరణతో చూసుకునే విధంగా పటిష్ఠ నిబంధనలు చట్టంలో పొందు పరచారు. అనేక దేశాలు చట్టాలు చేసిన 50 ఏళ్ళ తర్వాత, "తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007" మన దేశంలో రూపొదించ బడ్డది. ఐతే దీని గురించి ఎలాంటి అవగాహన సదస్సులు నిర్వహించక పోవడం, సదరు చట్టంపై చాలా మందికి అవగాహన లేకపోవడం, సర్వత్రా కనిపిస్తున్నది. ఫలితంగా ఆ చట్టం నిరుపయోగం అవుతున్నది. సంరక్షణ, భద్రత కల్పించాల్సిన వయోవృద్ధులను, సీనియర్ సిటిజన్లను కుమారులు, కూతురులు విడిచిపెట్టి, పరిత్యాగం చేసే విధంగా, బుద్ధిపూర్వకంగా వ్యవహరించినా, చట్ట ప్రకారం శిక్షార్హమే. శిక్షాకాలం ఒక టర్మ్‌కు, మూడు మాసాల జైలు శిక్ష లేదా అపరాధ రుసుము, గరిష్టంగా ఐదు వేల రూపాయలు, రెండింటిని విధించవచ్చు. జిల్లాస్థాయిలో అప్పిలేట్ ట్రిబ్యునల్ కు జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్. డి. ఓ. నిర్వహణ అధికారులుగా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు ఒక వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని, సీనియర్ సిటిజన్లకు వేరుగా క్యూ పద్ధతి ప్రవేశపెట్టాలని, దీర్ఘకాలిక, అంతిమ పునర్వికాసం లేని రోగాల చికిత్సల సదుపాయాలు, ప్రభుత్వమే కల్పించాలని, 2007 సంక్షేమ చట్టం నిర్దేశిస్తున్నా, అమలుకు నోచుకోక పోవడం శోచనీయం. వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం జారీచేసిన వృద్ధుల సీనియర్ సిటిజన్ సంక్షేమ చట్టం పై, సదవగాహన కల్పించడానికి సదస్సులు ఏర్పాటు, ప్రతి జిల్లాలో ఒక వృద్ధాశ్రమం, సీనియర్ సిటిజన్ "డే కేర్" సెంటర్ల నిర్వహణ, ప్రతి మండలంలో వీరి రక్షణ, వైద్య సహాయం కోసం వైద్యశాల, బాధ్యతను ప్రభుత్వం పూర్తిగా మరిచింది. వయోవృద్ధుల సంక్షేమానికి ఒక డైరెక్టరేటును ఏర్పరచి తగిన నిధులను ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. జిల్లాలలో సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ లను నెలకొల్పాలి. తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ నియమావళి చట్టం 2011 నిబంధనల మేరకు, జిల్లా కేంద్రాలలో అప్పిలేట్ ట్రిబ్యునళ్ళు, డివిజన్ కేంద్రాలలో ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేసి బాధితుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలి. ఇతర రాష్ట్రాలలో రవాణా సంస్థల బస్సులలో, 30 శాతం రాయితీ ఉండగా, తెలంగాణలో ఇప్పటివరకు లేదు. ఇంటి పన్నులో 30% రాయితీ ఆదాయపు పన్ను పూర్తిగా మినహాయింపు ఇవ్వాలి. కళ్ళజోళ్ళు, వినికిడి తదితర పరికరాలు, వీల్ చైర్స్, వాకింగ్ సాధనాలు అందించాలి. వీరి రక్షణ చర్యలు గైకొనాలి. దేవాలయాలలో ప్రత్యేక దర్శనం అవకాశం కల్పించాలి.

## వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి



బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమముగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యముగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా ఆగష్టు 21న అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డే జరుపు కుంటున్నారు. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు తున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో– వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప– ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే– రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

## ఉద్దిష్టమైనది మాస శివరాత్రి



మాస శివ రాత్రి. ప్రతి నెలా వచ్చే మన శివుని పండుగ. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా కృష్ణ పక్షం చతుర్దశి నాడు ఆ భోళా శంకరుని ఉద్దేశించి చేసుకునే పూజ. ఈ రోజున ఉపవాసం, ప్రదక్షిణాలు ప్రత్యేకముగా, విశిష్టముగా ఉంటాయి. చంద్రమా మనసో జాతః అని పెద్దలు చెపుతూ ఉంటారు. అంటే చంద్రుడు మన మనస్సుకు కారకుడు. చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడు కేతువు ప్రభావము ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆ చంద్రుడిని తల పైన పెట్టుకున్న చంద్రశేఖరుని శరణు వేడడం సదాచారం. ఓం నమఃశ్శివాయ అనే పంచాక్షరీ మహామంత్రం యజుర్వేదం రుద్రాధ్యాయం లోనిది. 'న, మ, శి, వ, య. మంత్రం' 'ఓం' కారంతో ప్రారంభం అవుతుంది. ఓం... మహాబీజాక్షరం. 'న' అనేది భగవంతునిలోని కాంతిని తెలియ చేస్తున్న ఈ పంచాక్షరాలను పంచభూతాలు అని కూడా అంటారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు నిర్వచనం చెప్పారు. ఈ మంత్రోచ్చారణ పంచ భూతాల సంబంధంగా చెపుతారు. న అంటే భూమి, మ అంటే నీరు, శి అంటే నిప్పు, వ అంటే గాలి, య అంటే ఆకాశం అని ఈ మంత్రంలో ఉన్న అక్షరాలకు వివరణ ఇచ్చారు. మానవ శరీరం పంచభూతాత్మకం. నమశ్శివాయ అనే అయిదు అక్షరాలను పలికినప్పుడు పంచ భూతాలతో నిండిన శరీరం శుభ్రమవుతుంది. ఒక్కో అక్షరం ఒక్కో భూతాన్ని శుభ్రం చేస్తుంది. 'న' భూమికి సంబంధించిన భాగాలను, 'మ' నీటికి సంబంధించిన భాగాలను, 'శి' అగ్నికి సంబంధించిన భాగాలను, 'వ' గాలికి సంబంధించిన భాగాలను, 'య' ఆకాశానికి సంబంధించిన భాగాలను పరిశు భ్రం చేస్తాయి. భోళా శంకరుడు అభిషేక ప్రియుడు నాలుగు చుక్కల నీరు పోసి, మూడు దళాలు ఉన్న బిల్వ దళం మనసారా పెడితే సంతోషించి వరాలనిచ్చే వరదుడు. శివభక్తుడైన సౌనంద గణేశ ముని ఒకసారి యమ లోకానికి వెళ్లగా యమధర్మరాజు ఆయనను సత్కరించి, వచ్చిన కారణమేమిటని అడిగాడు. తాను యమలోకంలోని విశేషాలను చూడడానికి వచ్చినట్లు ముని చెప్పారు. దీంతో తన లోకంలో నరక యాతనలు అనుభవిస్తున్న పాపాత్ములను యముడు ఆ మునికి చూపించాడు. వారి పరిస్థితికి జాలిపడిన ఆ మహర్షి.. ఓ జనులారా! ఇది 'ఓం నమశ్శివాయ' అనే మంత్రం దీనిని ఉచ్చరిస్తే మీ యాతనలు పటాపంచ లవుతాయని తెలిపారు. ముని చెప్పగా వారంతా పంచాక్షరిని జపించారు. దీంతో వారికి నరక విముక్తి లభించి, అంతా కైలాసం చేరుకున్నారట. అధికార గర్వముతో దుర్వాస మహర్షిని అవమానించిన దేవేంద్రుడు ఆ మహానుభావుని శాప కారణంగా తన సమస్త సంపదలు సముద్రం పాలు అవ్వడం చూస్తూ ఉండి పోయాడు. మందర పర్వతమును కవ్వముగా, వాసుకిని తాడుగా చేసుకుని క్షీర సాగరమును మథించినప్పుడు ముందుగా లోకాలన్నిటినీ భస్మం చేస్తుందా అని అనిపించేలా ఉగ్రతతో హాలాహలం పుట్టింది. అమ్మవారి అనుమతి తీసుకుని ఆ లోకాధారుడు ఆ కాలకూట విషయాన్ని తాను స్వీకరించి లోకాలను కాపాడాడు. క్షీరసాగర మథనం మరలా కొనసాగేలా చూసాడు. తన లోపల ఉన్న లోకాలకు కష్టం కలగకుండా గొంతులోనే నిలుపుకుని శ్రీకంఠుడు, గరళకంఠుడు, నీలకంఠుడు అయ్యాడు. శివుడికి ఈ రోజును ప్రీతి పాత్రమైన రోజున శివుడికి అభిషేకాలు, పూజలు చేయడం వలన కోరిన కోర్కెలు నెరవేరుతాయి అని ప్రతీతి. శివరాత్రి అనగా శివుని జన్మదినం (లింగోద్భవం) అని అర్థం. శివుని జన్మ తిథిని అనుసరించి ప్రతి నెలా జరుపుకునేదే మాస శివరాత్రి. మహాశివుడు లయ కారకుడు. లయానికి (మృత్యువునకు) కారకుడు కేతువు. అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి సమయంలో చంద్రుడు క్షీణించి ఉంటాడు. చంద్రమా మనసో జాతః అనే సిద్ధాంతము ప్రకారము చంద్రుడు క్షీణ దశలో ఉన్నప్పుడూ జీవులపై ఈ కేతు ప్రభావము ఉండటము వలన వారి వారి ఆహారపు అలవాట్లపై ప్రభావము చూపడం వలన జీర్ణశక్తి మందగిస్తుంది. తద్వారా మనస్సు ప్రభావిత మవుతుంది. మాస శివరాత్రి నాడు ఉపవాసము ఉండి, వీలైతే శివాలయ దర్శనం చేసుకొని, శక్తి మేర 3, 5, 11, 18, 21, 54, 108 ఇలా ప్రదక్షిణలు చేయవచ్చు. అదేవిధంగా ఆరోజు ప్రదోష వేళ శివునకు మారేడు దళములతో లేదా కనీసము గంగా జలముతో అభిషేకాది అర్చనలు చేయడము మంచిది. ఇవేమీ చేయడానికి అవకాశములేని వారు, ఆరోగ్యవంతులు, అలాగే గృహములో అశౌచ దోషము లేనివారు ఈ రోజు ఉపవాసము ఉండడం చేయాలి. శివనామ స్మరణ చేస్తూ సాయంకాలం ప్రదోష సమయంలో శివునికి అభిషేకం చేయాలి. అభిషేకానంతరం, బిల్వాష్టోత్తరం చెపుతూ బిల్వ దళాలను శివునికి అర్పించాలి. కనీసం ఉపవాసం ఉండి, సాయం కాలం శివాలయానికి వెళ్ళి దీపారాధన చేసి పంచాక్షరీ మంత్రమైన ఓం నమః శివాయను జపించడం కూడా మంచిది. పన్నెండు మాస శివరాత్రులలో ఏ శివరాత్రికైనా సత్కర్మలు చేయడం వల్ల సత్ఫలితాలు పొందుతారు.

# ఇండ్ల పైనుండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలి

**రెక్కలె ఆస్తిగా జీవిస్తున్న ఇల్లు లేని పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్**





**భువనగిరి, ఆగష్టు 21( ప్రభాత సూర్య ):** ముస్త్యాలపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని పేదల ఇండ్ల పై నుండి వెళ్లిన విద్యుత్ లైన్లను వెంటనే తొలగించాలని, విద్యుత్ ప్రమాదం నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లెక్కలే ఆస్తిగా ఎలాంటి ఆధారం లేని నిరుపేదలైన కుటుంబాలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. బుధవారం భువనగిరి మండలం ముస్త్యాలపల్లి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వివిధ వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతు గ్రామంలోని ఎస్సీ కుటుంబాలు నివసించే వార్డులో విద్యుత్ పెద్ద లైను ఇండ్ల పై నుండి వెళ్లడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. పలుమార్లు అధికారులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం పసునాది ఎల్లయ్యకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే వారికి వేరే స్థలం లేక విద్యుత్తు వైర్ల కిందనే గతంలో ఉన్న గుడిసెను తొలగించి ఇల్లు నిర్మాణం చేస్తున్నారని పలుమార్లు విద్యుత్ వైర్లను ముందు రోడ్డు భాగములనున్న లేదా వెనక భాగంలో వేయమని కోరితే అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఉన్నవాళ్లు తమకు అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించమంటే వెంటనే తొలగించే అధికారులు పేదలు నివసించే ఇండ్లపై ఉన్న విద్యుత్ వైర్లను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో బిసి (వడ్డెర) కులానికి చెందిన ఐదు కుటుంబాలకు ఇల్లు లేక ఒక్కొక్క ఇంట్లో పిల్లా జెల్లలతో కాలం వెళ్ళదీస్తున్నారని మరి అలాంటి వాళ్లు ఇల్లు కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి ఇవ్వకుండా అని నర్సింహ అధికారులను ప్రశ్నించారు. ఇండ్లు ఇవ్వమంటే రాజకీయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వము తమ ఎన్నికల హామీలు ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి అర్హత ఉండి ఇల్లు లేకున్నా ఎందుకు ఇవ్వడం లేదని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయాలు మానుకొని అర్హత ఉన్న వారందరికీ తక్షణం ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని సూచించారు. లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనరసయ్య, సిపిఎం సభ్యులు, గ్రామ ప్రజలు పసునాది ఎల్లయ్య, రమేష్ నర్సింహ, సుర్పంగా రవి, పసునాది రాములు, నరేష్, బోదాసు మహేందర్, బోదాసు శేఖర్, నవీన్, యాదగిరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**చౌటుప్పల్. ఆగస్టు 20. ప్రభాత సూర్య:** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఐటి, వాణిజ్య, విద్య, టెలికాం, రక్షణ వంటి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు కోశాధికారి మహమ్మద్ ఖయ్యూం, సభ్యులు నల్ల నరసింహ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ బాబు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, ఓబీసెల్ అధ్యక్షులు ఆవుల యేసు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదాని గోపాల్, మహమ్మద్ ఎజాస్, వీరమల్ల సత్తయ్య, ఊదరి యాదయ్య, కంచర్ల జంగయ్య, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**పెబ్బేరు.ఆగస్టు 20 ప్రభాత సూర్య** పేదల పెన్నిధి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు బుదవారం పెబ్బేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మార్కెట్ చైర్మన్ ప్రమోదీని రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు.దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని వారు తెలిపారు.అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేందర్ గౌడ్,దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,వెంకట రమణ,గంధం రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు,రామన్ గౌడ్,శ్రీహరి రాజు,శివ సాయి, గంధం రంజిత్ కుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ కుమార్,సర్వేశ్,కావలి బాలస్వామి,మాజీ డైరెక్టర్ రాములు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ చెక్కుల పంపిణీ




**రామడుగు, ఆగష్టు 20( ప్రభాత సూర్య):** రామడుగు మండల కేంద్రానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ (తాజా మాజీ ఎంపీపీ) బుధవారం రోజున రామడుగు మండల కేంద్రంలో రైతు వేదికలో 84 కుటుంబాలకు 2,540,500 విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం మాజీ సర్పంచ్ కొల రమేష్, మాజీ మండల అధ్యక్షుడు బొమ్మరవేని తిరుపతి, రాజమల్లయ్య, బాల గౌడ్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ చంద్రారెడ్డి, నరేందర్ రెడ్డి, డైరెక్టర్ స్వామి, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, కనకయ్య, అంజయ్య, రాజేశం, మల్లేశం, బాపురాజు, మధు, రామ్ రెడ్డి, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ప్రకారమే న్యాయంగా వైద్య సేవలు అందించాలి




**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** వైద్య ఆరోగ్యశాఖలో వైద్యం సేవలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం చెపుతున్న రూల్స్, ఆమెండ్మెంట్స్, నిబంధనల ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టర్లు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్లకు ప్రగతి మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ఓరిఎంటేషన్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమంలో తెలిపారు. డాక్టర్లు ఎంతో నిపుణులైనప్పటికినీ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి.ఆక్ట్, ఎం.టి.పి.ఆక్ట్, ఐ.వి.ఎఫ్, సరోగసి నియమాలు, నిబంధనలు పాటిస్తూనే నాణ్యమైన సేవలు అందించాలని, ప్రజల నుంచి ప్రతీసారి విజ్ఞాపణలు వస్తున్నాయని, తెల్వక కొందరు, తెలిసీ కూడా కొందరు పాటించాల్సిన పద్ధతులను పక్కకు పెట్టి వ్యవహారిస్తున్నారని, అలా కాకుండా చట్టాలు చెప్తున్న నియమాలను, నిబంధనలను పాటిస్తూ పరదర్శకంగా వుండాలని, ట్రైన్డ్ ఆసుపత్రి స్టాఫ్ ఉండాలని, ఆసుపత్రి పరిసరాలు బాగుండాలని, వాటర్, ఫైర్ సేఫ్టీ మెజర్స్, ఆసుపత్రి పార్కింగ్ నియమాలు తప్పక పాటించాలని, తప్పానోసారిగా అందరు రిజిస్ట్రేషన్ చేయించుకొని హాస్పటల్స్ రన్నింగ్ చేయాలనీ, రాష్ట్రంలో ఖమ్మం పేరు ఎవరు చెడకొట్టవద్దని, ఆడపిల్లలను రక్షించే బాధ్యతను అందరం తీసుకుందామని, వైద్యశాఖ అధికారులతో పాటు మీకు కూడా వైద్యశాఖ సేవల చట్టాలపై ఓరియేంటేషన్ అవసరమని స్టేట్ ట్రైనర్లతో ఇప్పిస్తున్నామని, రికార్డులు, రిజిస్టర్లు, ఆన్లైన్, ఆఫ్లైన్ రిపోర్ట్స్ సరిగ్గా సబ్మిట్ చేయాలనీ, ఏమైనా ప్రాబ్లమ్స్ వుంటే చెప్పండని డాక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్లను అడిగారు. ఇద్దరు డాక్టర్లు తమ సమస్యలను, అనుమానాలను అడిగారు. అడిషనల్ కలెక్టర్ డా. శ్రీజ డాక్టర్లు పాటించాల్సిన చట్ట నిబంధనలు, నియమాలు, పద్ధతులు వివరించి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకటరమణ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. , ఐ. ఎం. ఏ. జిల్లా అధ్యక్షులు డా. కంభంపాటి నారాయణ రావు, స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు , రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్థాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డి.పి.ఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డి.డి.ఎం. నాగరాజు, డి.ఎస్.ఓ. వేణు, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ చక్ర హరి రామరాజు జన్మదిన వేడుకలు



**నల్గొండ ఆగస్టు 20 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు లో సత్య ఫంక్షన్ హాల్ లో బుధవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే అవార్డు గ్రహీత బీసీ సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు శ్రీ చక్ర హరి రామరాజు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకొని ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తొలి మలి దశల ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమ నాయకులని వీరి జీవితమే ఒక త్యాగం, అందరికీ ఆదర్శప్రాయమని గుర్తు చేశారు. కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు మీ కుటుంబానికి నిండు నూరేళ్లు ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కేశ బోయిన శంకర్ ముదిరాజ్, కాశయ్య గౌడ్, టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళి, దుడుకు లక్ష్మీనారాయణ, వెంకన్న గౌడ్, కర్నాటి యాదగిరి వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరి

**ఎస్సై ఎం సంజీవరెడ్డి**




**గట్టుప్పల్, ఆగస్టు 20 (ప్రభాతసూర్య):** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లోనే అనుమతుల కోసం దరఖాస్తు చేయాలని గట్టుప్పల్ ఎస్సై ఎం. సంజీవరెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు ఆలస్యం చేయకుండా ఆన్లైన్‌లోనే అనుమతి ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉత్సవాల సమయంలో విద్యుత్, అగ్ని ప్రమాదాలకు సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు హాజరుగా ఉండాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టమ్ ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, అలాగే డీజేలు నిషేధించబడ్డాయని ఆయన హెచ్చరించారు. అదే విధంగా, పండుగను భక్తి, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ఎస్సై సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే వెంటనే 100 డయల్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## నామాపురం అంతంపేట రహదారి బీభత్సం

**స్థానికులు ప్రభుత్వాన్ని, రోడ్లు మరమ్మతులు చేయాల్సిన అధికారులను వేడుకుంటున్నారు**

**కనీసం ఇప్పటికైనా గుంతలు పూడ్చి రహదారిని సవరించాలని ప్రజలు భయపడకుండా రాకపోకలు సాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు**

**గ్రామస్తుల మాటల్లో “రోడ్డు సరిచేయకపోతే మాకు బ్రతుకు భారమవుతుందంటున్నారు**

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ రోడ్డుపై దృష్టి సారించాలని వేడుకుంటున్నారు**

**ఈ సమస్య పైన స్పందించకపోతే తీవ్ర ఆంధ్రలో చేస్తామని ప్రయాణికులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు**



**గట్టుప్పల్ ప్రభాతసూర్య 20** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం నుండి అంతంపేట వరకు ఉన్న రహదారి గుంతలమయంగా మారి, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడంతో ప్రజలకు నరకయాతనగా మారింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ఈ రోడ్డు పరిస్థితి మాత్రం మారకపోవడం స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తోంది. ప్రజలు నిత్యం రాకపోకల కోసం ఈ రహదారినే ఆధారపడుతుంటారు. కానీ గుంతల కారణంగా వాహనాలు నడపడం కష్టంగా మారింది. ఎవరైనా ఎమర్జెన్సీ పరిస్థితుల్లో చిక్కుకుంటే ప్రాణాలు గాలిలో దీపాలు లాగానే మిగిలిపోతాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లోరోసిస్ బాధితులు, వృద్ధులు, రోగులు ఈ మార్గంలో ప్రయాణించడం మరింత కష్టసాధ్యమైంది. తాజాగా నామాపురం నుండి అంతంపేటకు ఒక వికలాంగుడిని దించేందుకు వెళ్ళిన సందర్భంలో ఈ దారుణ పరిస్థితిని ప్రత్యక్షంగా చూశామని, దానికి సంబంధించిన ఫోటోలు సాక్ష్యంగా ఉన్నాయని గ్రామస్థులు చెబుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**రామడుగు, ఆగష్టు 20( ప్రభాత సూర్య ):** రామడుగు మండల కేంద్రంలో బుధవారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి హరీష్ (తాజా మాజీ ఎంపీపీ) రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఆధునికరణ, ఐటీ సంస్థలు నిలపడంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎంతో అహర్నిశలు కష్టపడిన నేత రాజీవ్ గాంధీ అని తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల మాజీ సర్పంచ్ కొల, రమేష్ మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శీను జెట్టిపల్లి వీరయ్య తడగొండ నర్సిమ్ బాబు ,హనుమంతు, నరసయ్య, అంజయ్య, బాపురాజు, ఆంజనేయులు, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టర్ లో వివరాలు నమోదు చేయాలి

**చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్**




**చౌటుప్పల్.ఆగస్టు 20. ప్రభాత సూర్య :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉత్సవనిర్వాకులు పోలీస్ శాఖ రూపొందించిన కి లాగిన్ అయ్యి ప్రత్యేక పోర్టర్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ సూచించారు. ముందస్తు అనుమతి తీసుకుంటే మానిటరింగ్ చేయడం సులభం అవుతుందన్నారు. కావున ప్రతి గణేష్ మండప నిర్వాహకులు పోర్టర్ లో తమ వివరాలు నమోదు చేసుకోని పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని సిఐ మన్మథకుమార్ బుధవారం పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలిపారు.

# సామర్థి ప్రవీణ్‌కు డాక్టరేట్

**తుర్కయంజాల్, ఆగస్టు 20, ప్రభాత సూర్య:** ఇబ్రహీంపట్నంలోని సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సామర్థి ప్రవీణ్‌కు డాక్టరేట్ వరించింది. ఓయూలో నిర్వహించిన కాన్వకేషన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. సివిల్ ఇంజినీరింగ్‌లో దశాబ్దానికి పైగా అనుభవం ఉన్న ప్రవీణ్... ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మోలుగారం కుమార్ మార్గదర్శకత్వంలో మోడలింగ్ ఆఫ్ ట్రావెల్ బిహేవియర్ ఇన్ లీజర్ ట్రావెల్, ఏ కేస్ స్టడీ ఆఫ్ ఇండియన్ సిటీస్ అనే అంశంపై పరిశోధన చేశారు. యాచారం మండలం చింతుల్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో ప్రవీణ్ జన్మించారు. ఆర్థిక సమస్యలున్నప్పటికీ చిన్నప్పటి నుంచి కష్టపడి చదివిన ప్రవీణ్... హైదరాబాద్ సీబీఐటీలో బీటెక్



పూర్తి చేశారు. ఐఐటీ రూర్కీలో ఎంటెక్ చేశారు. ప్రవీణ్ డాక్టరేట్ సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి




**నల్గొండ ఆగస్ట్ 20 ప్రభాత సూర్య** భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని మాజీ జెడ్పిటిసి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు భారత మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చి నవభారత నిర్మాణానికి నాంది పలికాడని అన్నారు. అదేవిధంగా వాణిజ్య రంగాన్ని ఎంతో మెరుగుపరచాడని పేర్కొన్నారు. సుస్థిర పాలన కొనసాగించి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేశాడని అన్నారు. చిన్న వయసులోనే ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి ఎన్నో సేవలు అందించాడని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను రాహుల్ గాంధీ కొనసాగిస్తున్నాడని, ఓట్ల చోరీపై పోరాటాలు చేస్తున్నాడని అన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప, మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్రీనివాస్, మందడి శ్రీనివాస్ రెడ్డి, బొజ్జ శంకర్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, ఎండి ఇంతియాజ్, మామిడి కార్తీక్, గాలి నాగరాజు, కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, ఇటికాల శ్రీనివాస్, దుబ్బ అశోక్ సుందర్, కంచర్ల ఆనంద్ రెడ్డి, జహంగీర్ బాబా, వంగాల అనిల్ రెడ్డి, పోలే జయకుమార్, తదితరులు పాల్గొన్నారు

## గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి



**పెబ్బేరు ఆగస్టు 20 ప్రభాత సూర్య** గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ యుగంధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ఉత్సవాలను హిందూ, ముస్లింలు సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. మండపాల వివరాలను పోలీసుస్టేషన్ లో తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు. మండపాలు, ఉత్సవాల్లో ఏమైనా ఇబ్బందికర సంఘటనలు జరిగితే మండపాల నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు. లౌడ్‌స్పీకర్లు, డీజేలకు అనుమతి తప్పనిసరన్నారు. రాత్రి పదిలోపు పూజలు, ఇతర కార్యక్రమాలన్నీ ముగించాలని సూచించారు. మద్యం సేవించికానీ, అనుమతి లేని కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయి






-అరవిందో జూనియర్, నలంద డిగ్రీ కళాశాలలో బోనాల సంబరాలు...

-కళాశాల ప్రిన్సిపల్స్ వల్లమల్ల రాజశేఖర్, పోలు విష్ణుకుమార్

**-చౌటుప్పల్. ఆగస్టు 20. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని అరవిందో జూనియర్ కళాశాల, నలంద డిగ్రీ కళాశాలలో బోనాల సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, కళాశాలలోని మహిళా ఉపాధ్యాయులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. తెలంగాణ సంస్కృతి ప్రకృతిని పూజించడం, గ్రామ దేవతలను పూజించడం, ప్రజలను చల్లగా చూడమని గ్రామ దేవతలకు నైవేద్యం పెట్టడమే బోనం అని కళాశాలల ప్రిన్సిపాల్స్ వల్లమల్ల రాజశేఖర్, పోలు విష్ణు కుమార్ లు అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతిని నేటి తరం విద్యార్థులు తెలుసుకొని కొనసాగించాలని అందుకోసమే కళాశాలలో బోనాల పండుగను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్స్ వాలుగొండ శ్రీనివాస్, చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు కడగంచి రాములు, నాగలక్ష్మి, బాలరాజు, సువర్ణ, కళ్యాణి, శ్రీవాణి, శ్రీదేవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ నాయకులు పరామర్శ

**ప్రభాత సూర్య ప్రతినిధి (మర్రిగూడ) ఆగస్టు 20** మర్రిగూడ మండల కేంద్రంలో వట్టిపల్లి గ్రామంలో లిఇటీవల అనారోగ్యానికి గురై నా శిరీష వాడ బిక్షమయ్య సీనియర్ నాయకుడుఇంటి వద్ద విశ్రాంతి తీ సుకుంటున్నారు. వారి ఇంటి వద్దకు మునుగోడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు మరి గ్రామంలో కార్యకర్తల యోగక్షేమాలు గ్రామ అభివృద్ధి గురించి కార్యకర్తలను అడిగి తెలుసుకున్నాడువీరి వెంట పొనుగోటి దేశ్ముఖ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బూరుగు నాగరాజు మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు. జగన్ రైతు సమన్వయ సమితి



మాజీ కన్వీనర్ బచ్చు .రామకృష్ణ మండల అధ్యక్షుడు శంకర్, మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, ఏనుగుల సత్తిరెడ్డి, మలిగిరెడ్డి గోవర్ధన్ ,రెడ్డి బొమ్మిడి సత్తిరెడ్డి, నీల శంకర్, మాధగోని యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చొప్పదండి, ఆగష్టు 20( ప్రభాత సూర్య):** అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు, రాజనీతిజ్ఞుడు, అతిచిన్న వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తుపై దూర దృష్టితో ఆలోచిస్తూ భావితరాల్లో భరోసా నింపేలా ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్న రాజీవ్ గాంధీ దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఐటి, కమ్యూనికేషన్, విద్య , ఆర్థిక, పరిశోధన, పంచాయతీ రాజ్, పరిపాలన, ఎన్నికలు ఇలా పలు రంగాల్లో సంస్కరణలకు రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టగా, నాడు ఆయన వేసిన బీజాలే నేడు మహా వృక్షాలుగా మారి ఆ ఫలాలను మనం నూతన పథంలో నడిపించేలా రాజీవ్ గాంధీ ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాల వల్లనే ఈరోజు మనం అగ్ర దేశాల సరసన నిలబడ్డామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, మార్కెట్ కమిటీ వైస్




చైర్మన్ మునిగాల రాజేందర్, ఆత్మ ఛైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్,ముద్దం తిరుపతి, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్,నెరుమట్ల మల్లేశం, తోడేటి డేవిడ్, మావురపు రాములు,గుంటి స్వరూప, చిలుముల స్వప్న, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, సత్తు శ్రీనివాస్, గడమళ్ళ గంగారం,పెద్ది రాజేందర్,కనుమల్ల రాజశేఖర్, బోడిగే తిరుపతి,బండారి అఖిల్,నూనె చందు, బూస భీమయ్య,సోమిడి శ్రీనివాస్,ఆకుల సురేష్,దొంతి శ్రీధర్ రావు, ఎలుగు రాజేందర్, ఎస్.కె మస్తాన్,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## డెంగ్యూ మలేరియా వ్యాధులపై అవగాహన సదస్సు

**పెబ్బేరు ఆగస్టు 20 ప్రభాత సూర్య** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశలమేరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా . మంగళవారం పెబ్బేర్ మున్సిపాలిటీ 5వ వార్డు లో అంగన్వాడీ బిల్డింగ్ దగ్గర డెంగ్యూ మలేరియా వ్యాదుల నివారణ అవగాహన మరియు డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను. స్పెషల్ ఆఫీసర్ మిరాజ్ అహ్మద్ నిర్వహించారు. మున్సిపల్




కమీషనర్ ఖాజా అరీఫుద్దీన్. మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో కుండలలో టైర్ లలో. కులర్ లలో, పూల కు డి. లలో నీరు మలేరియా వ్యాదులను అరికట్టడ మనందరి భాధ్యత అని తేలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల నేపథ్యంలో వర్షపు నీళ్లు కారే చౌడు మిద్దెలు, పెంకుటిల్లు వంటి ఇల్లు ఉన్న వాళ్ళు ఏదైనా ప్రమాదం జరగక ముందే వెంటనే అటువంటి ఇల్లును ఖాళీ చేసి వేరే చోటు కి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు బాలీశ్వరమ్మ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్ రాజు, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తురుక కాశల సమస్యల పరిష్కరించాలి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి పత్రం అందజేసిన-రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్



**సంస్థాన్ నారాయణపూర్, ఆగష్టు 20( ప్రభాత సూర్య):** తెలంగాణ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయానికి వెళ్లి తురకకాశల సమస్యల గురించి తీన్మార్ మల్లన్నకు క్లుప్తంగా వివరించారు. అనంతరం తురక సమస్యల పరిష్కారాని కై వినతి పత్రాన్ని అందించి, తమ గొంతును అసెంబ్లీలో వినిపించాలని కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ తుర్కకాశల సమస్యలపై అసెంబ్లీలో తప్పకుండా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడే సాబ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రహీం తదితరులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి

వినాయక ఉత్సవ కమిటీ నియామకం



**చౌటుప్పల్. ఆగస్టు 20. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ విద్యానగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు రాణి రుద్రమదేవి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ వినాయక మహిళా ఉత్సవ కమిటీకి అధ్యక్షురాలుగా పోలోజు శ్రీలత, కమిటీ సభ్యులుగా చోల్లేటి పద్మ, కొత్త గొల్ల అరుణ, పుట్టా రమణ, బొజ్జ రజిని, చెందక దేవి, సంగం ప్రశాంతి, వీరగంటి మేఘన, నీలివాడ ప్రభ, వినుకొండ సరిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు .

## బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి

: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**మద్దూర్ ఆగస్టు 20 ప్రభాత వార్త** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కోస్గి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ఆంజనేయులు ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. బుధవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఆంజనేయులుకు ఎస్సైగా రెండు స్టార్ లను అలంకరించి అభినందనలు తెలియజేసారు. అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా, నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సైగా పదోన్నతి పొందిన ఆంజనేయులుని కోస్గి పోలీస్ స్టేషన్ ఎస్సై 2 గా బదిలీ చేయడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు.

## బిఎస్పి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ గా అయితరాజు అభయేందర్



**సంస్థాన్ నారాయణపూర ఆగష్టు 20( ప్రభాత సూర్య ):** రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ ఆదేశానుసారం మునుగోడు నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జిగా అయితరాజు అభయేందర్ ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ప్రకటన లో తెలియజేశారు.

## తండ్రిని పట్టించుకోని కుమారులపై చర్యలు తీసుకోవాలి

బలం బీరప్ప ఆవేదన



**గట్టుప్పల్, ప్రభాతసూర్య ఆగస్టు 20:** నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామానికి చెందిన బలం బీరప్ప తన ముగ్గురు కుమారులు తండ్రిని పట్టించుకోకుండా ఆస్తులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని, వృద్ధాప్యంలో తనను రోడ్డుపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన వివరాల ప్రకారం తనకు 9 ఎకరాల 17 గుంటల భూమి, రెండు ఫ్లాట్లు, సొంత స్థలం ఉన్నాయని తెలిపారు. పెద్ద కుమారుడు, చిన్న కుమారుడు హైదరాబాద్‌లో జీవనం సాగిస్తుండగా, రెండవ కుమారుడు చాకచక్యంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని తనను పట్టించుకోవడంలేదని వాపోయారు. అంతేకాకుండా, తన అనుమతి లేకుండా ఇంటిని అక్రమంగా కూలగొట్టి, గ్రామపంచాయతీ రికార్డులో నమోదు చేసుకున్నారని తెలిపారు. “గ్రామపంచాయతీ రికార్డులో చేసిన ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసి, నా ముగ్గురు కుమారులకు సమానంగా ఆస్తి పంపిణీ జరిగేలా చూడాలి. నాకు న్యాయం చేయాలి” అని బలం బీరప్ప విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎంపీడీవో, వంటి అధికారులకు వినతి పత్రాలు అందజేసినా, ఇప్పటివరకు అధికారులు విచారణ చేపట్టకుండా ఎంపీడీఓ, సెక్రటరీ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. “వృద్ధాప్యంలో తండ్రిని పట్టించుకోని కుమారులపై తగిన చర్యలు తీసుకోవాలి” అని అధికారులను ఆయన కోరారు. గట్టుపల్ ఎంపీడీవో వివరణగట్టుప్పల్ఎంపీడీవో మాధవ రెడ్డి గారి వివరణ కోరగా బాలం బీరప్ప పేరుమీద ఎలాంటి పత్రాలు లేవు కనుక దాన్ని అధికారికంగా విచారణకు మావద్ద ఏ అధికారం లేదు అని బీరప్ప రెండో కుమారుడు డైరెక్ట్ గా రిజిస్ట్రేషన్ అయినందువలన బాలం బీరప్ప వద్ద ఎలాంటి పత్రాలు లేనందున మనం చర్యలు తీసుకునేందుకు ఎలాంటి అర్హత లేదని ఆయన అన్నారు ఏమైనా అవకతవకలు ఉంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోమని చెప్పానని ఆయన వివరణ ఇచ్చారు







# ఎస్ఎస్ఎంబీ 29 కోసం ఎస్ఎస్ రాజమౌళి కొత్త ప్రయోగం.. జంగిల్ సఫారీ రైడ్ అందుకేనా..?

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి సినిమా అంటే విజువల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. జక్కన్న వీఎఫ్ఎక్స్ పార్ట్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటుంది. అందుకు మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలే ఉత్తమ ఉదాహరణగా చెప్పొచ్చు. అందుకే భారతీయ సినీ చరిత్రలో జక్కన్న సినిమాలు చాలా ప్రత్యేకమైనవిగా నిలిచాయి. కాగా ఇప్పుడిక ఎస్ఎస్ఎంబీ 29 సినిమాతో బిజీగా ఉన్నాడు ఎస్ఎస్ రాజమౌళి. మహేశ్ బాబు లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. భారత్‌లో కొన్ని కీలక షెడ్యూల్స్ షూట్ చేసిన జక్కన్న టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం ప్రస్తుతం నైరోబిలో ల్యాండ్ అయింది. ఇప్పటికే మూవీ హీరోయిన్ ప్రియాంకా చోప్రా ప్రైడ్ ల్యాండ్స్ (సింహాలకు ఆవాసమైన సవన్నా భూభాగం)లో సఫారీ రైడ్ చేసి హైనా, హిప్పోపొటామస్, ఆస్ట్రిచ్, ఆఫ్రికన్ బఫెలో లాంటి వాటిని కెమెరాలో బంధించి ఆ ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు, మూవీ లవర్స్ సినిమా గురించి ఆసక్తికర చర్చ తెరపైకి తెచ్చారు. ఇంతకీ విషయమేంటంటే ఈ సినిమా కోసం జక్కన్న సీజీ వర్క్‌కు బదులు కొత్త మెథడ్‌ను ఫాలో అవుతున్నాడని చర్చించుకుంటున్నారు. సినిమాలోని సన్నివేశాలను రియలిస్టిక్‌గా చూపించి అభిమానులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు జక్కన్న టీం నైరోబీలోని జంగిల్‌లో సఫారీ రైడ్ చేస్తూ ఇలా జంతువులను షూట్ చేస్తున్నారని అంటున్నారు. సెరెంగెటి నేషనల్ పార్క్ టాంజానియాతోపాటు ఇతర లొకేషన్లలో నెక్ట్స్ షెడ్యూల్ కొనసాగనుంది. అంటే సీజీకి బదులు కెమెరాతో తీసిన రియలిస్టిక్ సీన్లను సినిమాలో చూపించనున్నాడన్నమాట. మేకర్స్ ముందుగా చెప్పినట్టుగానే ఈ చిత్రం అద్భుతమైన గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ డ్రామా కాబోతుందని తాజా వార్తలు మరోసారి హింట్ ఇచ్చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్విరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మరి రాబోయే రోజుల్లో ఎస్ఎస్ రాజమౌళి టీం నుంచి ఏదైనా అధికారిక అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.

# ప్రభాస్ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఊహించలేదు

టాలీవుడ్‌లో ప్రభాస్ తొలి సినిమా ఈశ్వర్‌లో మెప్పించిన కోలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీదేవి విజయ్ కుమార్. అంతకుముందే తమిళంలో చాలా చిత్రాలు చేసిన శ్రీదేవి.. రుక్మిణి మూవీతో తెలుగులో అడుగుపెట్టింది. టాలీవుడ్‌లోనూ చాలా సినిమాల్లో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో చివరిసారిగా వీర చిత్రంలో కనిపించిన శ్రీదేవి.. చాలా ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తోంది. నారా రోహిత్ హీరోగా వస్తోన్న సుందరకాండ మూవీలో కనిపించనుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన శ్రీదేవి విజయ్ కుమార్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల్లో ఒకటని.. తొలి సినిమాతోనే మాస్ హీరోగా మెప్పించారని అన్నారు. ఆ సినిమా సమయంలోనే ప్రభాస్ స్టార్ అవుతాడని మేము అనుకున్నామని తెలిపింది. కానీ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఎవరు కూడా ఊహించలేదని శ్రీదేవి వెల్లడించింది. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి అని.. ఒకరికి చెడు జరగాలని అస్సలు అనుకోరని అన్నారు. ఆయనది చిన్నపిల్లాడి మనస్తత్వమని శ్రీదేవి పేర్కొంది. కాగా. సుందరకాండ చిత్రాన్ని వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో శ్రీదేవి కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో వృతి వాఘాని హీరోయిన్‌గా నటించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది.





# జయ్ దేవరకొండ కింగ్‌డమ్.. మాస్ సాంగ్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా మెప్పించింది. జూలై 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ నుంచి సూపర్ హిట్ సాంగ్ మేకర్స్ రిలీజ్ చేశారు. రగిలే రగిలే అంటూ సాగే మాస్ సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాట విజయ్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు.



# ట్విస్ట్‌తో ఓటీటీలోకి పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు.. ఇంతకీ ఏం మార్పులు చేశారో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా హరిహరవీరమల్లు పార్ట్-1 జులై 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అభిమానులను నిరాశపరిచింది. సినిమాలో వచ్చే కొన్ని సన్నివేశాలపై భారీ ఎత్తున ట్రోల్స్ వెల్లువెత్తాయి. కాగా థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయలేకపోయిన ఈ చిత్రం ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. కేవలం నాలుగు వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది హరిహరవీరమల్లు. ఈ మూవీ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా పలు మార్పులతో ఓటీటీ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఓటీటీ మూవీ లవర్స్ కోసం కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేశారు. వీఎఫ్ఎక్స్ హార్స్ రైడింగ్ సెకండాఫ్‌లో పవన్ కల్యాణ్ విల్లు ఎక్కుపెట్టే సన్నివేశాలపై ప్రేక్షకులు, అభిమానుల పెద్ద ఎత్తున ట్రోల్స్ వచ్చిన విషయం తెలిసిందే. తుఫాను వచ్చే సమయంలో వారి మధ్య జరిగే ఘర్షణకు సంబంధించిన సీన్లను తీసివేశారట. ఓటీటీ వెర్షన్‌లో ఈ సన్నివేశాలను పూర్తిగా తొలిగించారని ఇన్‌సైడ్ టాక్. కొత్త వెర్షన్ ప్రకారం అసుర హననం పాట తర్వాత పార్ట్ 2 అనౌన్స్‌మెంట్‌తో సినిమా ముగియనుంది. బాబీ డియోల్‌తో ఎదురుపడే సన్నివేశాలు, సైక్లోన్ ఫైట్ సహా 15 నిమిషాలు ఓటీటీ వెర్షన్‌లో తీసేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ కట్స్ తీసేయగా ప్రస్తుతం హరిహరవీరమల్లు ఓటీటీ రన్‌టైం 2 గంటల 33 నిమిషాలన్నమాట. మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేస్తుందో చూడాలి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.